
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 293 | హైదరాబాద్ | మంగళవారం | 09 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






# వైఎస్సార్ పథకాలు దేశానికే ఆదర్శం

- మాజీ ముఖ్యమంత్రికి రేవంత్ నివాళి...
- ఆయన చేసిన సేవలను స్మరించుకున్న సీఎం
- నిజమైన కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపు
- ప్రధాని పదవికి అడుగు దూరంలో రాహుల్ గాంధీ: సీఎం రేవంత్

**తెలంగాణవీణ/హైదరాబాద్,విజయవాడ, జూలై8:** వైఎస్సార్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గాంధీ భవన్ లో నేడు జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు.. ఇక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, వైఎస్సార్ ముద్ర ప్రజల గుండెల్లో భద్రంగా ఉందన్నారు. సంక్షేమం వివరాలు 2లో




## కాంగ్రెస్‌లో పదవుల పండగ

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై8:** కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన నామినేటెడ్ పోస్టులపై నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా ఈ ఏడాది మార్చి 16న 37 మందికి వివిధ శాఖల్లో చైర్మన్లుగా ప్రకటిస్తూ సీఎంవో వర్గాలు ఓ నోట్ రిలీజ్ చేశాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నియామకాలకు బ్రేక్ పడగా.. తాజాగా విడుదలైన నియామక ఉత్తర్వులతో వివరాలు 2లో



## మహిళలకు ప్రతికూలంగా మారవచ్చు : సుప్రీంకోర్టు

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,జూలై8:** నెలసరి సెలవుల మంజూరు మహిళలకు ప్రతికూలంగా, హానికరంగా మారవచ్చని సుప్రీంకోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై రాష్ట్రాలతో, ఇతర భాగస్వామ్య సంస్థలతో చర్చించి ఫ్రేమ్‌వర్క్ రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.ఇది విధానపరమైన అంశమని, తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ కోర్టు మహిళలకు ఈ సెలవులు మంజూరు చేయాలని నిర్ణయిస్తే.. అది వారికి ప్రతికూలంగా, హానికరంగా మారవచ్చని సందేహం వ్యక్తం చేసింది. ఫలితంగా పలు సంస్థలు మహిళలను ఉద్యోగులుగా నియమించకుండా తప్పించుకునేందుకు యత్నించవచ్చని పేర్కొంది.శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ సెలవులు ఎలా తోడ్పాడతాయని పిటిషనర్‌లను ప్రశ్నించింది. ఈ సెలవులు వారిని శ్రామిక శక్తి నుండి దూరం చేయవచ్చని, తాము ఆవిధంగా కోరుకోవడం వివరాలు 2లో

## కవిత. డిఫాల్ట్ బెయిల్ ఫిటిషన్



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ, జూలై8:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నాలుగు నెలలైనా బెయిల్ లభించలేదు. దీంతో బెయిల్ కోసం అనేకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆమె ప్రస్తుతం డిఫాల్ట్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో న్యాయస్థానం కవితకు తొలి నుంచి జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తోంది. అదే సందర్భంలో బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తోంది. తాజాగా డిఫాల్ట్ బెయిల్ కోసం కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. నిర్ణీత వ్యవధిలోగా సీబీఐ దర్యాప్తు పూర్తిచేయలేకపోడంతో తమ క్లయింట్కు బయిల్ ఇవ్వాలని కవిత తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. వెంటనే డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు.**డిఫాల్ట్ బెయిల్ అంటే ఏంటి?...** నిర్దేశించిన సమయంలో దర్యాప్తు పూర్తిచేయకపోతే జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న నిందితులకు బెయిల్ పొందే హక్కు ఉంటుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిందితులకు ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. సీఆర్పీసీ 167(2) ప్రకారం ఏదైనా ఒక కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థలు నిర్దిష్ట గడువులోగా విచారణ పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ పోలీసులు సకాలంలో చార్జిషీట్ దాఖలు చేయకపోతే కోర్టు నుంచి అనుమతి తీసుకోవల్సి ఉంటుంది. అలాచేయని పక్షంలో నిందితులకు బెయిల్ పొందే అవకాశం ఉంటుంది. దీనిని డిఫాల్ట్ బెయిల్ అంటారు. ప్రతికేసు విషయంలో డిఫాల్ట్ బెయిల్ నింబధనలు ఒకే విధంగా ఉండవు. నేరాలు, కేసుల తీవ్రత ఆధారంగా గడువు ఉంటుంది. సాధారణంగా వివరాలు 2లో




**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై8:**ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. పశ్చిమ, మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.ఏపీలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రాయలసీమతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణ విషయానికి వస్తే ఈరోజు హైదరాబాద్, రంగారెడ్డి, భువనగిరి, మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, వికారాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, వివరాలు 2లో

## మణిపూర్ బాధితులకు రాహుల్ భరోసా

**తెలంగాణవీణ/ఇంఫాల్,జూలై8:** మణిపూర్‌లోని జిరిబం, చురచంద్‌పూర్ జిల్లాలలోని పునరావాస శిబిరాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం సందర్శించి అక్కడ తలదాచుకున్న నిర్వాసితులతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన జాతుల మధ్య ఘర్షణలలో ఇప్పటి వరకు 200 మంది మరణించగా నిర్వాసితులైన పౌరులు సహాయ శిబిరాలలో తలదాచుకున్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న తర్వాత ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టమొదటిసారి సంక్షుభిత రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. ఘర్షణలు ప్రారంభమైన తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించడం ఇది మూడవసారి.ఈ ఏడాది జనవరిలో రాహుల్ తన భారత్ జోడో న్యాయ యాత్రను మణిపూర్ నుంచే మొదలు పెట్టడం విశేషం. తన తాజా పర్యటనలో రాహుల్ మొదగటా జిరిబం హయ్యర్ సెకండరీ స్కూలులో నెలకొల్పిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని, తమ అనుభవాలను జిరిబంలో నిర్వాసితులు రాహుల్ గాంధీకి వివరించినట్లు మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీషం మేఘచంద్ర విలేకరులకు తెలిపారు. వారికి అవసరాలు ఏమిటో కూడా రాహుల్ నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు.ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని తమ



వద్దకు రాలేదని ఒక బాలిక రాహుల్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఆ బాలిక రాహుల్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. జిరిబంలో రాహుల్ గాంధీని కలుసుకునేందుకు వేలాది మంది తరలివచ్చారని, రాహుల్‌కు తమ కష్టాలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారని మేఘచంద్ర తెలిపారు. జిరిబం నుంచి అస్సాంలోని సిల్చర్ మీదుగా రోడ్డు మార్గంలో ఇంఫాల్ విమానాశ్రయం చేరుకున్న రాహుల్ చురచంద్‌పూర్ ఇజిల్లాలోని తుయిబాంగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించారు.అక్కడ కూడా ఆయన నిర్వాసితులతో మాట్లా డారు. ప్రజలకు మద్దతు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడమే రాహుల్ గాంధీ పర్యటన లక్ష్మని మేఘ చంద్ర తెలిపారు. ఇటీవల జరిగిన ఘర్షణలలో తీవ్రంగా నష్టపోయిన బాధితుల సమస్యలను తెలుసుకోవడం పట్ల కాంగ్రెస్ చూపుతున్న చిత్తశుద్ధికి ఈ పర్యటనే నిదర్శనమని ఆయన అన్నారు. మణిపూర్‌లో గత ఏడాది మే నెలలో మైతీ, కుకీ జాతుల మధ్య ప్రారంభమైన హింసాత్మక ఘర్షణలలో 200 మందికిపైగా ఇరుపక్షాల ప్రజలు మరణించారు.

## పూరీ సముద్ర తీరంలో రాష్ట్రపతి...

**తెలంగాణవీణ/ఒడిశా,జూలై8:** ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము.. ఆ తర్వాత పూరీ సముద్ర తీరంలో మార్నింగ్ వాక్ చేశారు. సాధారణంగా ఎప్పుడూ చీరకట్టులో కనిపించే ద్రౌపదీ ముర్ము.. వాకింగ్ కు వీలుగా ఉండేలా పంజాబీ డ్రెస్ ధరించారు. 'తీరం వెంబడి నడుస్తున్నపుడు అలల సవ్వడి, చల్లని గాలి, సముద్రపు హోరు ధ్యానం చేస్తున్న అనుభూతిని కలిగించాయి. నిన్న జగన్నాథుడిని దర్శించినపుడు ఇలాంటి అనుభవమే కలిగింది' అని ఎక్స్ లో తెలిపారు. ప్రకృతి వనరులు మనల్ని ఎంతగానో ఆకర్షిస్తాయని, అలాంటి ప్రకృతిని ధ్వంసం కాకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందనని అన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి భవన్ కార్యాలయం రాష్ట్రపతి 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది.



## ఆక్సిజన్ కోసం మొక్కలు పెంచుదాం : మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు 2లో

# కాంగ్రెస్‌లో పదవుల పండగ

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతల్లో సంతోషం నెలకొంది. తాజాగా విడుదలైన జీవో ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని 35 కార్పోరేషన్లకు కొత్త చైర్మన్లను నియమించనున్నారు.**కార్పొరేషన్లకు చైర్మన్లు వీళ్లే..** ఎండీ రియాజ్: తెలంగాణ స్టేట్ గ్రంధాలయ పరిషద్ పోడెం వీరయ్య: తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కాల్వ సుజాత: తెలంగాణ స్టేట్ అరవైశ్య కార్పోరేషన్ ఆర్ గురునాథ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పోరేషన్ ఎన్ గిరిధర్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్ జనక్ ప్రసాద్: తెలంగాణ స్టేట్ మినిమమ్ వేజస్ అడ్వైజరి బోర్డ్, ఎం విజయ బాబు: తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చల్లా నరసింహ రెడ్డి: తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కో–ఆపరేషన్ లిమిటెడ్, కె. నరేందర్ రెడ్డి: శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఇ.వెంకట్రామి రెడ్డి: కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, రాంరెడ్డి మల్రెడ్డి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ, జబ్బార్: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ :నాయుడు సత్యనారాయణ : తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, అనిల్ ఎరావత్: తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నిర్మల జగ్గారెడ్డి: తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ లిమిటెడ్, ఐతా ప్రకాష్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, మన్నె సతీష్ కుమార్ : తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఎన్.ప్రీతమ్, తెలంగాణ స్టేట్ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నూతి శ్రీకాంత్, తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబల్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా బెల్లయ్య నాయక్, తెలంగాణ స్టేట్ గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా కె.తిరుపతి, మోస్ట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా జె.జైపాల్, తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా పటేల్ రమేశ్ రెడ్డి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎం.ఏ.ఫహీం, తెలంగాణ స్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా బంద్రు శోభారాణి, తెలంగాణ స్టేట్ వికలాంగుల కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఎం.వీరయ్య, తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా కె.శివ సేనారెడ్డి, తెలంగాణ సంగీత నాట్య అకాడమీ చైర్మన్ గా అలేఖ్య పుంజల, తెలంగాణ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఎస్. అన్వేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి చైర్మన్ గా. కాసుల బాలరాజు, రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల చైర్మన్ గా జంగా రాఘవరెడ్డి, తెలంగాణ స్టేట్ కో–ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా మనాల మోహన్ రెడ్డి, తెలంగాణ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా రాయల నాగేశ్వరావు రావు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘ చైర్మన్‌గా మెట్టు సాయి కుమార్.

## మాట తప్పం..మడమ తిప్పం... రుణ మాఫీ చేసి తీరుతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి..

**తెలంగాణవీణ/హైదరాబాద్:** ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పై వెనక్కి తగ్గేది లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . ఎట్టిపరిస్థితుల్లోనూ రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ 75 జయంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి పాల్గొని మాట్లాడారు. ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తిరిగి కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారని ఈ చేరికల పరిణామమే రాష్ట్ర ప్రభుత్వం బాగా పని చేస్తోందనడానికి నిదర్శనం అన్నారు.ఇక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇవాళ తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిలో దూసుకుపోతున్నదంటే దానికి వైఎస్ఆర్ హయాంలో చేపట్టిన ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఇతర మౌళిక సదుపాయాలే కారణం అన్నారు. వైఎస్ దీర్ఘకాలిక పునాదుల వల్ల ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. వైఎస్ పాలన చిరస్థాయిగా నిలుస్తుందని, వైఎస్ ఆలోచన మార్గంలో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాష్ట్రంలో రాబోయే రెండు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం పని చేయడం కోసం వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు అంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని భట్టి అన్నారు. వివిధ కారణాలతో పార్టీకి దూరమైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్ అభిమానులు, పాత తరం కాంగ్రెస్ నాయకులంతా తిరిగి కాంగ్రెస్ లో చేరాలని ఆయన పిలుపు ఇచ్చారు.



# వైఎస్సార్ పథకాలు దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

అంటే వైఎస్సార్ గుర్తుకొస్తారని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు వైఎస్సార్ సంక్షేమమే స్ఫూర్తి అని అన్నారు. వైఎస్సార్ భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా ఆయన స్ఫూర్తి బతికే ఉంటుందన్నారు. వైఎస్ అకాల మరణం కాంగ్రెస్ కు తీరని లోటన్నారు. వైఎస్సార్ నిజ మైన వారసులు కాంగ్రెస్ లో కి రావాలని సూచించారు. వైఎ స్సార్ ఆశయాలను కొనసాగిస్తాని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారని చెప్పారు. రాహుల్ జోడో యాత్రకు వైఎస్సార్ పాదయాత్ర స్ఫూర్తి అని వెల్లడించారు.

### ప్రధాని పదవికి ఒక్క అడుగు దూరంలో రాహుల్

ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలో ఉన్నారని చెప్పారు సీఎం రేవంత్. రాహుల్ ను ప్రధానిని చేసే వరకు కార్యకర్తలు కష్టపడాలని కోరారు. రాహుల్ ప్రధాని అయితేనే పేదలకు మేలు జరుగుతుందన్నారు.రాహుల్ ను ప్రధాని చేయడ మే లక్ష్యమని వైఎస్సార్ చెప్పారన్నారు. **పంజాగుట్టలో..** దివంగత వైఎస్సార్ జయంతి సందర్భంగా పంజాగుట్టలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్లో జరిగిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిల, మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ ,మంత్రి పొన్నం ప్రభాకర్..వైఎస్ఆర్ 75 వ జయంతి వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ దివంగత మహానేత మనందరి మార్గదర్శి నాలాంటి విద్యార్థి నాయకుడికి దిశా దశా చూపెట్టినటువంటి పెద్దలు రాజశేఖర్ రెడ్డి గారికి హృదయపూర్వక నివాళులర్పిస్తున్న..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం కొనసాగుతుంది.రాజశేఖర్ రెడ్డి గారి ఆశయం సగం నెరవేరింది.ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావాలి.దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి.అప్పటివరకు కాంగ్రెస్ కార్యకర్తలుగా ఎన్ఎస్యూఐ నుండి వచ్చిన నేతలుగా తెలంగాణ విభజన కొరకు ఎంత గట్టిగా కొట్లాడినామో ఈరోజు ఆంధ్రప్రదేశ్ హక్కులకు సంబంధించి ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కూడా మీతో కలిసి



నడుస్తం..పెద్దలు వైఎస్ఆర్ గారు విద్యార్థి సంఘ నాయకుడిగా మా రాజకీయ గురువు చొక్కరావు గారు తీసుకొచ్చి అప్పగిస్తే మార్క్ ఫెడ్ చైర్మన్ గా తరువాత ఎంపిగా పార్లమెంట్ ఎంపీల కన్వీనర్ గా చేసిన తరువాత ఆనాటి నుండి ఒక నిబద్ధతతో పనిచేస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం..పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకుండా ఉన్నాం..మీరు కూడా కాంగ్రెస్ పార్టీ వదిలిపెట్టిన తిరిగి మీ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలోకి రావాలని రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి గారి. బాటలో నడుస్తూ మా జిల్లాకు సంబంధించిన నాయకులైన శ్రీధర్ బాబు ,అది శ్రీనివాస్ గర్యనేక మంది ముందుకు వెళ్తున్నాం.మిత్రుడు రుద్రరాజు రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల మా మిత్రులు నాయకులు మీ ఇంచార్జి మాణిక్ ఠాకూర్ నాయకత్వంలో మా ఇన్చార్జి దిపాదాస్ మున్షీ నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి బట్టి అందరం కలిసి మీ కుటుంబ సభ్యులుగా ఉంటాం.

# ఆక్సిజన్ కోసం మొక్కలు పెంచుదాం : మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణవీణ/హైదరాబాద్:** రామంతాపూర్, జులై 8 ఆక్సిజన్ కోసం మొక్కలు పెంచుదామని, గ్రేటర్ పరిధిలో 30లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా మొక్కలు నాటే వనమహోత్సవం కార్యక్రమం ఈరోజు నుండి ప్రారంభించా



మన్నారు. ఇప్పటికే 60లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రకృతిని కాపాడేందుకు బాధ్య తతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని, వాటిని కాపాడే బాధ్యత అక్కడ నివసించే స్థానికులదేన న్నారు.జీహెచ్ఎంసీ పరిధిలోని ముప్పై సర్కిల్లో, 56 ప్రాంతాల్లో ఏడు వేల మొక్కలు నాటే కార్యక్రమం జరుగు తుందన్నారు. గతంలో మాదిరి కాకుండా ఆక్సిజన్ ఇచ్చే మొక్కలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రతికూలంగా మారవచ్చు : సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)


లేదని హెచ్చరించింది.పిటిషనర్ మరియు న్యాయవాది శైలేంద్ర త్రిపాఠి తరఫున హాజరైన న్యాయవాది రాకేష్ ఖన్నాను మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిని, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటిలను కలిసేందుకు అనుమతించింది. ఈవిషయంలో రాష్ట్రాలు ఏమైనా చర్యలు తీసుకుంటే కేంద్రంతో సంప్రదింపులకు అడ్డుకాదని ధర్మాసనం స్పష్టంచేసింది.మహిళలకు నెలసరి సెలవులు కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు గతంలో తిరస్కరించింది. ఈ సమస్య విధానపరమైన అంశం కావడంతో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. అయితే ఇప్పటి వరకు కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సీనియర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో 3 రోజుల పాటు భారీ వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కుమురం భీమ్, నిర్మల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు దేశ వ్యాప్తంగా 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ 11 రాష్ట్రాల జాబితాలో ఏపీ, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, కేరళ, తమిళనాడు, గోవా ఉన్నాయి. ఉత్తరాఖండ్ లో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా కేదార్ నాథ్, బద్రీనాథ్ రహదారులు కూడా మూతపడ్డాయి.

## సింగరేణి ఉద్యమ నేత రమాకాంత్ ఆచూకీపై ప్రకటన చేయాలి.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్



**తెలంగాణవీణ/జమ్మికుంట:** పదిహేనేండ్లుగా జన జీవన స్రవంతిలో ఉంటున్న సింగరేణి ఉద్యమ నాయకుడు, రచయిత మహ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మానవ హక్కులు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే డీజీపీ ఈ వ్యవహారంపై స్పందించి హుస్సేన్ ఆచూకీపై ప్రకటన చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత టీ హరీశ్ రావు డిమాండ్ చేశారు. ‘ ప్రజా పాలన అని చెప్పుకుంటూ అక్రమ నిర్బంధాలు ,అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదు. హుస్సేన్ ప్రాణాలకు ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి‘ అని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు.జమ్మికుంటలోని పాత మార్కెట్ వద్ద గల తన సొంతింట్లో ఉన్న హుస్సేన్ అలియాస్ రామాకాంత్ ను సోమవారం తెల్లవారుజామున ఆరు గంటలకు పోలీసులు అరెస్ట్ వారంట్ లేకుండా అరెస్ట్ చేశారని మానవ హక్కుల వేదిక ఆరోపించింది. తాము మఫ్టీలో వచ్చిన పోలీసులం అని చెప్పడం తప్ప, ఎక్కడి నుంచి వచ్చారో, ఎందుకు వచ్చారో, ఎందుకు తీసుకెళ్తున్నారో చెప్పలేదని పేర్కొంది. స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా సమాచారం లేదని, బంధు మిత్రులు రకరకాల ప్రయత్నాలు చేస్తే కరీంనగర్ పోలీసులని, బెల్లంపల్లి పోలీసులని అనధికారిక సమాచారం చెప్పారే తప్ప అధికారికంగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ఆరోపించింది.

# కవిత. డిఫాల్ట్ బెయిల్ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

నిందితులను అరెస్ట్ చేసిన తర్వాత 24 గంటల్లో విచారణ పూర్తిచేయడం సాధ్యం కాదని భావిస్తే దర్యాప్తు సంస్థలు నిందితులను కోర్టులో ప్రవేశపెట్టి కస్టడీ కోరాల్సి ఉంటుంది. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత ఆ వ్యక్తి జ్యూడిషీయల్ కస్టడీకి వెళ్లిపోతాడు. అప్పటి నుంచి నిందితుడిని విచారించాలంటే న్యాయస్థానం అనుమతి తీసుకోవల్సి ఉంటుంది. మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష లేదా కనీసం పదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల్లో కస్టడీ గడువు గరిష్ఠంగా 90 రోజులు ఉంటుంది. మిగతా కేసుల విషయంలో గరిష్టంగా దర్యాప్తు సమయం 60 రోజులు ఉంటుంది. ఈ గడువు పూర్తయినా కూడా కేసు విచారణ పూర్తికాకపోతే నిందితులు బెయిల్ పొందే చట్టబద్ధమైన హక్కునే డిఫాల్ట్ బెయిల్ అంటారు. కవిత కేసుకు సంబంధించి ఈ గడువు పూర్తవడంతో ఆమె తరఫున లాయర్లు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ బెయిల్ పిటిషన్పై రౌస్ అవెన్యూ కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కంటే బాబుకు రహస్య ఏజెండా ముఖ్యం.. విజయశాంతి అనుమానం..!

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై8:**ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కంటే తన టీడీపీ ప్రయోజనాలే రహస్య ఏజెండా ఉన్నాయా? అన్న అనుమానం కలుగుతున్నదని సినీ నటి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఉభయ తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు వచ్చారని అందరూ భావించారని విజయశాంతి తన –ఎక్స్ (మాజీ ట్విట్టర్)– ఖాతాలో పోస్టు చేశారు. కానీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అనడం పలు అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు.–తెలంగాణాలో తెలుగుదేశం ఎప్పటికీ బలపడదు గాని.. తన కూటమి మిత్రపక్షం బీజేపీతో కలిసి తెలంగాణలో బలపడటానికి కుట్రలు చేయాలని ప్రయత్నిస్తే టీడీపీతోపాటు బీజేపీ కూడా ఇక్కడ మునుగడంతోపాటు అడ్రస్ గల్లంతయ్యే అవకాశాలు ఉద్యమ తెలంగాణలో తప్పక ఏర్పడి తీరుతాయి. తిరిగి తెలంగాణవాదులు, ఉద్యమకారులు పోరాట ప్రస్థానానికి కదలటం నిశ్చయమైన భవిష్యత్ వాస్తవం.అంతే కాదు, అసలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన బాగున్నదని విస్పష్టంగా ప్రకటించిన చంద్రబాబు గార్కి, తెలంగాణ రాష్ట్రంలో టీడీపీని తిరిగి బలోపేతం చేస్తాం అని అనవలసిన అవసరం ఏమున్నది?– అని విజయశాంతి ప్రశ్నించారు.కూటమి మిత్ర పక్షం బీజేపీకి కూడా తెలంగాణలో కాంగ్రెస్ పరిపాలన మంచిగున్నది. మీ నాయకులెవరైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయవలసిన అవసరం లేదు అని చెప్పటం తప్పక సమంజసంగా ఉంటది, బహుశా – అంటూ.. హర హర మహాదేవ్.. జై తెలంగాణ అని విజయశాంతి ముగించారు.



## నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి



**తెలంగాణవీణ, కీసర:** నాగారం మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ను సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 409, 412 ఆర్టీసీ కాలనీలోని ముఫైపీట్ల రోడ్డులో నూతనంగా ఫ్లాట్ నెంబరు 246 లోని రోడ్డపైకి వచ్చి నిర్మాణం జరుగుతుందనీ, 245 లోని రోడ్డును ఆక్రమించి చేపడుతున్న నిర్మణాలపై చట్ల పరమైన చర్యలు తీసుకోవానీ కాలనీవాసులు గండి అంజయ్యగౌడ్, ఫిలిప్స్, శంకర్, ఎ.కే.రాజు, మహేందర్ రెడ్డిలు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

## ఈటెలకు ఘన సన్మానం



**తెలంగాణవీణ,మల్కాజ్గిరి:** మల్కాజ్గిరి బిజెపి ఎంపీ గా గెలుపొందిన ఈటెల రాజేందర్ మొదటిసారిగా మల్కాజిగిరి వచ్చిన సందర్భంగా సోమవారం మల్కాజ్గిరి గౌతమ్ నగర్ డివి జన్‌చెందినగణేష్‌ముదిరాజ్‌కలిసిఎంపీనిఘనంగా సన్మానించారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి



**తెలంగాణవీణ, కీసర:** నాగారం మున్సిపల్ పరిధిలోని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీపాదరావును కలిసి మున్సిపల్ ఛైర్మన్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్ తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నాగారం మున్సిపాలిటీలో విస్తరిస్తోన్న కొత్త కాలనీలు, కొత్త లేఅవుట్‌లకు, ఎల్‌ఈడి స్ట్రీట్ లైట్ల సరఫరా, ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటు చేయాలని కోరారు.

## పోలీసుల అదుపులో మాజీ మావోయిస్టు హుస్సేన్

**తెలంగాణవీణ,జమ్మికుంట,జులై 08:**సికాస వ్యవస్థాపక సభ్యుడు, మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మహ్మద్ హుస్సేన్ రియాజ్ అలియాస్ సుధాకర్, రమాకాంత్‌ను సోమవారం తెల్లవారు జామున కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఆయన నివాసంలో కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 30 సంవత్సరాలు సుధీర్ఘంగా ఉద్యమంలో పని చేసిన రమాకాంత్ గతంలో జార?ండ్ రాష్ట్రంలో అరెస్ట్ అయి 12 ఏండ్లు జైలు జీవితం అనుభవించారు. అనారోగ్య కారణాలతో బెయిల్‌పై విడుదలైన ఆయన పదేళ్లుగా జమ్మికుంటలో సాధారణ జీవితం గడుపుతున్నాడు. అరెస్ట్ అయిన ఓ మావోయిస్టుకు సంబంధించిన బెయిల్ కోసం ప్రయత్నించడం.. తదితర అంశాలపై పోలీసులు సోమవారం తెల్లవారుజామున హుస్సేన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ శాఖల్లో పెరుగుతున్న అవినీతి ఏమౌతోంది అధికారుల నిజాయితీ

- **నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ రాథోడ్**


**తెలంగాణవీణ,మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 8:** ప్రభుత్వ పెద్దలు చెప్తున్న దానికి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న దానికి పొంతనే లేకుండ ఉంది తెలంగాణ అధికారుల పరిస్థితి. ప్రభుత్వ శాఖలు నిజాయితీగా పనిచేస్తున్నాయి. ప్రతి విభాగంలో పారదర్శకత పెరుగుతోంది. ప్రజాల వసరాల నిమిత్తం ఆఫీస్ సమయం ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 వరకు నిరంతరం ప్రజల అవసరాల ఫైల్లు ను చూస్తున్నారు పనులు వేగంగా జరిగిపోతున్నాయి. అని ఉన్నతాధికారుల ప్రచారం సాగుతూనే ఉంది. కానీ వాస్తవాలు దానికి భిన్నంగా ఉన్నాయి. ఇటీవల ఏసీబీకి ప్రభుత్వ ఉద్యోగులు పట్టుబడడమే ఇందుకు నిదర్శనం. ఎన్, బి మి, ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రవి రాజ్ రాథోడ్ పిసిడబ్ల్యూ న్యూస్ మేడ్చల్ ప్రతినిధి తో మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులకు, భారీగా జీతభత్యాలు ఉన్నప్పటికీ కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారు. పనుల నిమిత్తం కార్యాలయాలకు వెళ్లిన ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. కొంతమంది ధైర్యం సేసి ఏసీబీకి సమాచారం ఇస్తే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు. ఐన కూడ భయం లేని అధికారులు బాధితులను తన ఆఫీస్ ల చుట్ట తిప్పి తిప్పి ఆస్తి పంజరం ల చేసి చివరకు డబ్బులు ఇస్తేనే పని పూర్తవుతుందనేలా చేస్తున్నారు. తమ పని పూర్తి చేసుకోవాలన్న కారణంగా చాలామంది అధికారులకు అడిగినంత డబ్బు అప్పులు చేసి ఇస్తున్నారు. కొద్దిమంది మాత్రం ఏసీబీ అధికారులను ఆశ్రయి స్తున్నారు. కార్యాలయాల పనితీరు గురించి తెలుసుకుంటున్నారు. ఫ్రీగా లేదా ఫీజుల రూపంలో మాత్రమే చెల్లించి పనులు చేయించుకోగలుగుతున్నారు. లంచం డిమాండ్ చేసిన వారిని పట్టించేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన 9 మంది ఉద్యోగులు. మే28, రంగారెడ్డి జిల్లా, మియాపూర్ ఏడీఈ డి. రమేశ్ సబ్ ఇంజనీర్ పాండు సాయంతో 3500 రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. హైదరాబాద్, గోషామహల్ డివిజన్ మెట్రో వాటర్ వర్క్స్ ఆఫీస్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్ రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. మే 22 న పరిగి ఆర్టీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆకుల ప్రవీణ్‌కుమార్, మరో ప్రైవేటు వ్యక్తి ఆదిల్‌ఖాన్ 10 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు మే 17న షాద్‌నగర్ మునిసిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శేఖర్‌రెడ్డి 10 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. మే 13న వేములవాడ దేవస్థానం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ లక్ష్మణ్‌గౌడ్‌ను 6.5 లక్షల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మే 7న పెద్దమ్మగుడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంజనారెడ్డి లక్ష రూపాయల లంచం తీసుకుంటూ చిక్కాడు. నెల రోజుల క్రితం 15వేల రూపాయలు లంచం తీసుకుంటున్న రాజేంద్రనగర్ కోర్టు పీపీ ప్రసన్నలక్ష్మిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మే 31న కుషాయిగూడ లోని ఎస్ఐ వీరస్వామి మరియు సిఐ 3 లక్షలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికారు. ఇవి కొన్ని ఘటనలు మాత్రమే. ప్రతి శాఖలో ఉన్న లొసుగులను అవకాశం గా చేసుకుంటున్న కొంతమంది అవినీతి అధికారులు అమాయకులను దోచుకునేందుకు పథకం వేస్తున్నా రు. కొన్ని సందర్భాల్లో బయటి వ్యక్తులు కూడా వారికి సహకరించి అవినీతిలో భాగస్వాములు అవుతున్నారు. కిందిస్థాయి అధికారులు పోటీపడి అవినీతి సంపాదనపై దృష్టి సాధిస్తున్నారు. ప్రభుత్వాధి,కారులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కి కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ అధికారుల పైన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ప్రభుత్వాని రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.



# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- **పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహశీల్దార్‌కు అందజేత - బిజెపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళ నరేంద్ర రావు**

**తెలంగాణవీణ/తిరుమలయపాలెం,జూలై 8:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విప్లవం చెందిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేంద్ర రావు ఆధ్వర్యంలో సోమవారం తిరుమలాపాలెం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ నేతలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తున్నారు...వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ హామీల అమలు ఏమైంది.డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నేతలకు మేనిఫెస్టో మీద గౌరవం కూడా లేదు 7 నెలలు పూర్తికావస్తున్న రుణమాఫీ ఊసే లేదు వరి ధాన్యానికి 2683 మద్దతు ధర ఇస్తామని చెప్పి హామీ ఏమైంది.డిసెంబర్ 9న రుణమాఫీ ఎందుకు చేయలేదు? ఇందిరమ్మ రైతు భరోసా ఎక్కడ.వడ్డీ లేని రుణమిస్తా అన్నారు ఏమైంది. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని భువనగిరిలో లక్ష్మీ నరసింహ స్వామి మెదక్ లో ఏడుపాయల దుర్గమ్మ మీద రేవంత్ రెడ్డి ఓట్టు వేశారు.రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు టైం పాస్ చేస్తున్నారు.రేవంత్ రెడ్డి అడుగులు తడబడుతున్నాయి రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తోందని బీజేపీ కిసాన్‌మోర్చా ధ్వజమెత్తారు.మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడానికి కమిటీలు వేస్తుందే తప్పా.ఆ కమిటీలు కార్యరూపం దాల్చడానికి కాదన్నారు.రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా,కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆర్థిక తోడ్పాటు, పంటల బీమా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని మండల కేంద్రాల్లో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ దీక్షలను విజయవంతం చేసేందుకు కిసాన్‌మోర్చా నాయకులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి ఇతర పార్టీల వారిని కాంగ్రెసలో చేర్చుకోవడంపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదన్నా రు.రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కిసాన్‌మోర్చా అండగా ఉంటుందని, అవసరమైతే పోరాటాలకు వెనకాడ బోదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల గట్టు శ్రీనివాస్,య లాగందుల వీరభద్రం,బోడ వెంకట్రామ్, గుండ గోవర్ధన్‌లు పాల్గొన్నారు.



# ఆలయ కోనేరు మూసివేతకు నిరసనగా ప్రశాంతంగా జడ్చర్ల బంద్

- **పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన హిందూ ధార్మిక సంఘాలు**

**తెలంగాణవీణ/జడ్చర్ల టౌన్,జూలై8:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ వద్ద పెద్ద గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర గత శుక్రవారం కోనేరు మూసివేసిన నేపథ్యంలో కోనేరు మూసివేతకు కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హనుమాన్ దేవాలయం లో జరిగిన సమావేశంలో హిందూ ధార్మిక సంఘాలు రంగనాయక స్వామి ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల బంద్ కు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ లో హనుమాన్ దేవాలయం వద్దకు హిందూ ధార్మిక సంఘాల నాయకులు యువకులు భక్తులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు చేరుకుని జడ్చర్ల బాదేపల్లి గాంధీ చౌక్ నుంచి సిగ్నల్ గడ్డ నేతాజీ చౌరస్తా పోస్ట్ ఆఫీస్ వద్ద కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాలు బంద్ ప్రకటనకు మద్దతు ఇస్తామని కిరణ మార్చంట్ సంఘం,ప్రైవేటు స్కూల్ సంఘాలు స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం జడ్చర్ల నేతాజీ చౌరస్తా వద్ద రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ...బాదేపల్లి శ్రీ రంగనాయక స్వామి వద్ద కోనేరు మూసివేసిన కారకులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం హిందూ ధార్మిక సంఘాలు రంగనాయక స్వామి ఆలయం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి కి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్ బాబు,శ్రీనివాస్ యాదవ్, ఫణిరాజ్,అంజి బాబు,ఈటే శ్రీను,సాహితీ రెడ్డి,విక్కీ నరేష్,రాపోతుల శ్రీనివాస్, సూరేందర్, విడియో శ్రీను,పాత బజార్ శివ, నరేష్,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.





## పాత గుండ్లపల్లి టు అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలకు గోరింటాకు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** పాత గుండ్లపల్లి టు అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలకు గోరింటాకు ఆషాడ మాసం సందర్భంగా వర్షాలు మొదలైన వి కావున గోరింటాకు ప్రత్యేకత తెలుపుతూ ఎందుకు గోరింటాకు పెట్టుకోవాలో వివరించి పిల్లలకు గోరింటాకు పెట్టారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అక్త ర్ సూపర్వైజర్ జంగ మ్మ ప్రైమరీ స్కూల్ టీచర్ సంధ్యారాణి ఆయమ్మ మంగమ్మ పాల్గొన్నారు.

## ఎర్రవత్ అనిల్‌ని సన్మానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఎర్రవత్ అనిల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సన్మానించారు.నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ లో కలిసి మాట్లాడారు.కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వేంట ఇతర నాయకులు ఉన్నారు.

## దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని అసెంబ్లీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ మహానాయకుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రైతాంగానికి, పేదలకు చేసిన సేవలను ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారితో కలసి గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన బ్లెడ్ డోనేషన్ క్యాంపులో పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**తెలంగాణ వీణ/ఖమ్మం,జూలై8:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందిం చేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం హిమాం నగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు.విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం,రాయడం,బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు.విద్యుత్,త్రాగునీరు,టాయిలెట్ పనులు పూర్తయినట్లు, మైనర్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. మిగులు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏఎన్సి రిజిస్ట్రేషన్ చేసి,రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు.గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా,లైట్లు,ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.పాఠశాల లోపల,ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలని,ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో పాటు నేలపై కూర్చొని వారి విద్యా ప్రమాణాలు పరిశీలించారు.పిల్లలతో మమేకమై వారిని ఉత్సాహపరిచారు.

# గోశాల నిర్వాహకుల నిర్లక్ష్యానికి నలుగుతున్న మూగజీవాలు

### - అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు చోద్యం చూస్తున్న నిర్వాహకులు - ఇప్పటికైనా నిర్వాహకులు మూగజీవాలపై శ్రద్ధ చూపకి
### - ఆశాభవం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు






**తెలంగాణ వీణ/తొర్రూర్ రూరల్,జూలై8:**తొర్రూర్ పట్టణంలో ఉన్న గోశాలలో గోవులు వర్షానికి తడిసి ఎండకు ఎండుతూ సరియైన వసతులు లేక తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయవి గోశాల నిర్వాహకులు ఖుషి డ్రెస్సెస్ చక్రపాణి,మచ్చ సురేష్, మచ్చ సోమయ్య,చలువాది నారాయణ తక్షణమే రాజీనామా చేసి నూతన కమిటీని నియమించాలని వారు డిమాండ్ చేశారు.గోమాతలను కాపాడలని సాధు సంతులు సోమవారం తొర్రూర్ పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహి ంచి అనంతరం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... తొర్రూర్ గోశాల దుస్థితి పై అధికారులు స్పందించి నిర్వాకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోశాల అకౌంట్ లో లక్షల రూపాయలు ఉన్నప్పటికీ గోమాతల సంరక్షణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గోమాతల సంరక్షణ కోసం కాకుండా కేవలం వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు.ఇప్పటికైనా గోశాల నిర్వాహకులు తక్షణమే స్పందించి గోమాతల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సాధు సంతుల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వామి అరిహెూం,స్వామి అతిదేశ్వర, పర్వత స్వామి,నాగనందగిరి స్వామి,వెంకట దత్తానంద స్వామి,దేవకీ మాతాజీ,పద్మ మాతాజీ,రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్, రణధీర్,సర్వజీ మాతాజీ,భూలక్ష్మీ మాతాజీ, నాగాసాధువు,జ్ఞాన ప్రసూనానంద మాతాజీ,వివిధ మఠాలకు చెందిన స్వామీజీలు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాయక స్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా పరిరక్షించి అభివృద్ధి చేస్తా...

### -జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి





**తెలంగాణ వీణ/జడ్చర్ల టౌన్,జూలై8:** జడ్చర్ల మున్సిపాలిటీ బాదేపల్లి పాత బజార్‌లో గల పెద్దగుట్ట పై గత నాలుగు రోజు క్రితం శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర కోనేరు మూసివేసిన సంఘటన నేపథ్యంలో సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించి అక్కడ జరిగిన సంఘటన వివరాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బాదేపల్లి పాత బజార్ పెద్ద గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర శుక్రవారం జరిగిన కోనేరు పూడ్చివేత విషయం తెలిసిన వెంటనే జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తో మాట్లాడి శనివారం ఉదయం దానికి కారకులైన వ్యక్తి పై కేసు నమోదు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.ఈ సంఘటన గురించి స్థానికంగా ఉన్న ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేయకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు.చివరికి ఎవరు ఫిర్యాదు చేయకపోతే నేనే స్వయంగా అనిల్ అనే వ్యక్తితో సంఘటనపై ఫిర్యాదు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తక్షణమే సిఐ ఆదిరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ఆ కోనేరును యథాస్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే నిందితులను రిమాండుకు తరలించామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.ఈ సంఘటనపై నేను ఎమ్మెల్యేగా అన్ని విధాలుగా అధికా రులతో మాట్లాడి దానికి కారకులైన వ్యక్తులపై చర్యలు తీసుకో వడం జరిగిందన్నారు.కానీ కొందరు వ్యక్తులు రాజకీయ స్వలాభం కోసం వాట్సాప్ గ్రూప్ లలో ఎమ్మెల్యే పట్టించుకోవటం లేదని తప్పుడు పోస్టులు చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ సంఘటనను రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.దేవుని సంఘటనపై రాజకీయం చేయడం ఎంత వరకు సమంజసం అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.శ్రీ రంగనాయక స్వామి కోనేరు సంఘటన గురించి జరుగుతున్న పరిస్థితులను తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ విషయాలు తెలుసుకోకుండా హిందూ ధార్మిక సంఘాలు బంద్ కు పిలుపు నివ్వడం సరైన విషయం కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సంఘ టన పై అన్ని విధాలుగా విచారణ జరిపి నిందితులపై చర్య లు తీసుకోవడం జరిగిందన్నారు. నేను హిందువునే హిందూ మ తం పైన గాని,హిందూ దేవాలయాల పైనగాని ఎవరైనా ఇలాంటి చర్య లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐ ఆదిరె డ్డికి ఆదేశించారు.త్వరలోనే జడ్చర్ల పట్టణ పెద్దలత చర్చించి నూత న కమిటీని ఏర్పాటు చేసి దేవాలయ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. తహీల్దార్ సత్యనారా యణ రెడ్డి, బాద్మి శివకుమార్,వార్డు కౌన్సిలర్ సుంకసారి రమేష్, కుమ్మరి రాజు,మిన్ హాజ్,రవిశంకర్,ఎర్ర ఆనంద్, గయాజ్, కురుమూర్తి,తుంగ ప్రభు,ఖాజా,బాల్ రాజ్, యాదయ్యలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

### - ప్రభుత్వ భూముల్లో సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని మండలం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం

**తెలంగాణ వీణ/తిరుమలాయపాలెం,జూలై8:** తిరుమలాయపాలెం మండలంలో అన్ని గ్రామాలలో ధరణిలో గతంలో జరిగిన అవకతవకలపై,ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ చేసి నిజమైన భూహక్కుదారులను గుర్తించి, మిగులు భూములను అన్యక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలని,అలాగే గ్రామాలలో రెవిన్యూ సదస్సుల పేరిట ప్రజల నుండి క్రయ-విక్రయాలు జరిగే సాగులో ఉండి పట్టా పాస్ బుక్ లో ఎక్కని భూములు అలాగే ధరణి సమస్యలు అన్నింటిపై దరఖాస్తులను తీసుకుంటున్నారు.కానీ, ఇది మొక్కుబడిగా కాకుండా కాలయాపన చేయకుండా తెలంగాణ ప్రభుత్వం అధికారులు,గతంలో ధరణిలో జరిగిన తప్పులను చేయకుండా చేసిన వాటిని సరిచేస్తూ ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలన చేసి ఎంత భూమి ఎవరెవరి స్వాధీనంలో ఉందో అంతే భూమిని వారి పేరున పట్టా పాస్ బుక్ చేయాలని రైతుల చేను పక్కన ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైతే ఆక్రమించుకున్నారో వారి వద్ద నుండి తమరు ప్రత్యేక చొరవ తీసుకొని అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి, వారి వద్ద నుండి వెనక్కి తీసుకొని వాటిలో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అర్హులైన నిరుపేదలను గుర్తించి అట్టి భూములను పంపిణీ చేయాలని, తిరుమలాయపాలెం మండలం బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు, మట్టే నాగేశ్వర రావు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, డివిజన్ నాయకులు పాలేపొంగు మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైయస్ఆర్‌కు ఘన నివాళులు

**- వైయస్సార్ సంక్షేమ పథకాలను కొనియాడిన నేతలు - వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం - కాంగ్రెస్ నేతలు శేరి సతీష్ రెడ్డి**



**తెలంగాణవీణ/కూకట్‌పల్లి:** దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు, ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని, టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, టి పి సి సి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు శివారెడ్డి, నారాయణరెడ్డి, కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ ల సారథ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు, ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన



సేవలు గురించి కొనియాడారు , సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు, వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సంజీవరావు, మేకల మైఖేల్, సునీల్ యాదవ్, మేకల మైఖేల్, తమ్మినేని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి, బొత్స మల్లేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన నాయకులు



**తెలంగాణ వీణ, ఉప్పల్:** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వద్ద దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు సోమవారం మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎంపీ వి.హనుమంత రావు, హెచ్.సి.ఏ కార్యదర్శి దేవరాజ్, కోశాధికారి సి.జే.శ్రీనివాస్, సభ్యులు భాస్కర్, విగ్రహ రూపకర్త రాజు ఒడియర్, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ స్థానిక నేతలతో కలసి స్టేడియం వద్ద స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ఏర్పాటు పనులను ప్రారంభించి రాజీవ్ గాంధీ జయంతి రోజైన ఆగస్టు 20న విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టుగా వి.హెచ్ మీడియాకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఇతర ప్రముఖులు

**తెలంగాణ వీణ, ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన అటవీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి,స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా మొక్కలు నాటే వనమహత్సవం కార్యక్రమం ఈ రోజు నుండి ప్రారంభించామన్నారు. ఇప్పటికీ 60లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ప్రకృతిని కాపాడుటకు బాధ్యతతో మొక్కలు నాటే చేపట్టిందని, వాటిని కాపాడే బాధ్యత అక్కడ నివసించే స్థానికులది అన్నారు.. జీహెచ్ఎంసీ పరిధిలోని 30 సర్కిల్లో, 56 ప్రాంతాల్లో ఏడు వేల మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుంది. గతంలో కాకుండా మంచి ఆక్సిజన్ ఇచ్చే మొక్కలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేఖర్‌లు పాల్గొన్నారు.



# ఉప్పల్ సిర్కిల్‌లో ఘనంగా వన మహోత్సవం

**- మొక్కలు నాటిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే బీఎల్ఆర్, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**



**తెలంగాణ వీణ, ఉప్పల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం రామంతాపూర్ లో ఘనంగా జరిగింది. రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం వనమహోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలి తో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తా...

**- మల్కాజ్గిరి ఎంపీ అంటే మీకు అందే ద్రాక్ష అనుకోకండి ప్రత్యక్షంగా మీతో కలిసి పని చేస్తా... - ఎక్కడ ఆ ధర్మం అన్యాయం ఉంటుందో అక్కడ ఈటెల పోరాటం**




**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మల్కాజిగిరి ప్రజలు తనను భారీ మెజార్టీ తో గెలిపించి ఆదరించిన ప్రజల హామీలను తప్పకుండా నెరవేరుస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి %దీజీూ% ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు ఆయనను ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూకంచే చేను మేస్తోందన్నట్లు ప్రభుత్వం పని చేస్తోంది. కష్టపడి కట్టుకున్న పేదవారి ఇళ్లను కూల్చేశారు. తమ తాత జాగీరులా అధికారులు ప్రవర్తిస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను.రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా పనులు చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఎక్కడ అధర్మం అన్యాయం ఉంటుందో అక్కడ ఈటల పోరాటం ఉంటుంది. పదవి అనేది అలంకారం కాదు, రియల్ ఎస్టేట్ కోసం కాదు, ఇతరుల మీద కేసులు పెట్టడానికి కాదు, పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి అని నమ్మే వ్యక్తిని నేను అని ఈటల రాజేందర్ తెలిపారు.మల్కాజ్గిరి నియోజక వర్గంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయి. ఢిల్లీలో రైల్వే మంత్రి వద్ద మన సమస్యలు అన్నీ పెట్టాం. రైల్వే అధికారులతో జులై 11 వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు. మల్కాజ్గిరిలో కంటోన్మెంట్ రోడ్ల గురించి రాజనాథ్ సింగ్ తో కూడా మాట్లాడాను.. కాలనీల వారీగా సమస్యలు కూడా పరిష్కరిస్తామని మాటిస్తున్నాను. ఒక కార్పొరేటర్‌లా పని చేస్తాను. మల్కాజ్గిరి ఎంపీ అంటే మీకు అందే ద్రాక్ష అనుకోండి. ప్రత్యక్షంగా మీతో కలిసి పని చేస్తాను. కంచే చేను మేస్తోందన్నట్లు ప్రభుత్వం పని చేస్తోంది. కష్టపడి కట్టుకున్న పేదవారి ఇళ్లను కూల్చేశారు. తమ తాత జాగీరులా అధికారులు ప్రవర్తిస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. నా పరిధిలో ఉండే కంటోన్మెంట్, రైల్వే పరిధిలో నేను నా వంతు పని చేస్తాను. కానీ రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా పనులు చేస్తుంటే చూస్తూ ఊరుకోం అన్నారు. వర్షాకాలంలో జీహెచ్ఎంసీ ఏమాత్రం బాధ్యత తీసుకోవడం లేదు.



భారీ వర్షాలకు డ్రైనేజిలు పొంగి పొర్లుతున్నాయి. చెరువులలో గుర్రపు డెక్క పెరుగుతోంది. కార్పొరేటర్ల నుండి జీహెచ్ఎంసీ మేయర్ వరకూ అందరూ బాధ్యత వహించాలి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు.నేను చేయాల్సిన పనుల విషయంలో మీరంతా నిశ్చింతగా ఉండొచ్చు. నాకెలాంటి అప్లికేషన్లూ ఇవ్వాల్సిన పని లేదు. ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో నూటికి నూరుశాతం అన్ని అసెంబ్లీలలో బీజేపీని గెలిపించిన ఘనత మీదే. గేటెడ్ కమ్యూనిటీలలో, కాలనీలలో ప్రజలు చైతన్యవంతంగా ఓట్లు వేసి గెలిపించినందుకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు. ప్రజలు నచ్చి, మెచ్చి నాకు ఓట్లు వేశారు. ఐదేళ్ల తర్వాత కూడా ఇదే అభిమానంతో నాకు ఓట్లు వేస్తారని నేను నమ్మకంగా చెప్తున్నా అన్నారు. ఎందుకంటే నేను చేసే పని అలా, మీరు మెచ్చేలా ఉంటుంది. అందుకే మేము ఈటల అన్నకు ఓట్లు వేశాం అని మీరు గర్వంగా చెప్పుకునేలా పనులు చేస్తానని మాట ఇస్తున్నానని తెలిపారు.ఎక్కడ అధర్మం అన్యాయం ఉంటుందో అక్కడ ఈటల పోరాటం ఉంటుంది. పదవి అనేది అలంకారం కాదు, రియల్ ఎస్టేట్ కోసం కాదు, ఇతరుల మీద కేసులు పెట్టడానికి కాదు, పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి అని నమ్మే వ్యక్తిని నేను.మీరు నాకు ఇంత గొప్ప విజయం శ ఇది మీకే అంకితం చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటరీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటరీ కన్వీనర్ ఆర్ కే శీను, మల్కాజిగిరి బిజెపి కన్వీనర్ డిఎన్ వెంకటేష్, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్, వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి బిజెపి సీనియర్ నేతలు బాల్ లింగం వికే మహేష్ ముదిరాజ్,,వాసంశెట్టి శ్రీనివాస్, నరహరితేజ, మీడియా కన్వీనర్ వెంకట కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ద్వారకామయి కాలనీ అధ్యక్షుడిగా కుమారస్వామి ఎన్నిక

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** ఓల్డ్ సఫీల్ గూడా ద్వారకామయి కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా జె కుమారస్వామి ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా బి సంపత్, కోశాధికారిగా ఏ మల్లయ్య, ఉపాధ్యక్షులు గా ఏ చంద్రకాంత్ వీరయ్య గుప్త,, వి. పెంటయ్య, సలహాదారుగా తోట నాగేశ్వర్ జాయింట్ సెక్రెటరీలుగా ఎం నర్సింగరావు, డి బాలాజీ, సిహెచ్ సత్యనారాయణ, జి కిరణ్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని కుమారస్వామికి అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కాలనీ సంక్షేమం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు.



# ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్యకి మంత్రి పదవి రావాలని ప్రత్యేక ప్రార్థనలు





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యువజన కాంగ్రెస్ నాయకుడు ఎం డి సైఫ్ అలెరు శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్యకి మంత్రి పదవి రావాలని నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లోని దర్గా హజ్రత్ కాజా నైబ్ రసూల్ రహమదాబాద్ షరీఫ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎండి సైఫ్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రజా సేవకుడు అనునిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడు బీర్ల ఐలయ్య కి మంత్రి పదవి రావాలని ఈరోజు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. అల్లా దీవెనలతో బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని కోరుకుంటున్నాము ఆలేరు నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత బిర్లా ఐలన్న అనేక సేవా కార్యక్రమాలతొ పాటు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు . ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న బీర్ల ఐలయ్య కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాము.

# మున్సిపల్ కార్యాలయ ఉప్పలమ్మ పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉప్పలమ్మ పండుగ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.అమ్మవారిని దర్శిం చుకొని కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్,తదితరులు బీర్ల ఐలయ్య ని ఘనంగా సన్మానించారు.

# సందడిగా వెస్లీ కో ఎడ్యుకేషన్ హై స్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ వీణ, నాచారం:** నాచారంలోని వెస్లీ కోఎడ్యూ కేషన్ హైస్కూల్ (టీడబ్ల్యూఏ) పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాచారంలో ఘనంగా నిర్వహించారు. 2000...2001 పదవ తరగతికి చెందిన పూర్వవిద్యార్థులు 23 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆడిపాడి సందడి చేశారు. వేర్వేరు ప్రాంతాల్లో స్థిపడిన వారు కలుసుకున్నారు. తమ వయస్సును మరిచి ఆనందంగా మాట్లాడుకుంటూ అప్పటి మధుర సృతులను గుర్తు చేసుకొని చెప్పలేని ఆనందంతో మురిసిపోయి డ్యాన్సులు చేశారు.ఈ గెట్ టూగెదర్ కోసం కొందరు పూర్వ విధ్యా ర్థులు చాల కష్టపడి అందరిని ఒక వేదికపై తీసుకొచ్చారు. ఈ సంద ర్భంగా అప్పటి టీచర్లను వారు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివకృష్ణ, పుష్పలీల, సుప్రియ,ఇంద్ర, పంచరత్నం, ఇమాన్యుయెల్, జహంగీర్, స్వరూప, వినోద్ గౌడ్, ధనుంజయ్, శివరాం రెడ్డి, రాము, శివ దత్తుతో పాటు పలువురు పాల్గొన్నారు.




# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు..

**తెలంగాణవీణ, హైదరాబాద్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి 75 వజయంతి వేడుకలు రామకృష్ణాపురంలోని తడక జగదీశ్వర్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గుప్తా మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలందించారన్నారు. తన పాదయాత్రతో రాష్ట్రమంతా తిరిగి ప్రజాబలంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత వైఎస్సార్ దే అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి ఎంతోమంది నిరుపేదల ప్రాణాలు కాపాడిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. 108 కు శ్రీకారం చుట్టి, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెచ్చి బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతిగా అందరి గుండెల్లో వైయస్సార్ నిలిచారాని కొనియాడారు. విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు ప్రజల



మనిషిగా, రైతు బంధువుగా రైతును రారాజునూ చేసిన భగీరదుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 86 ప్రాజెక్టులు ప్రారంభించి రెండు రాష్ట్రాల్లో అపర భగీరథులుగా వైఎస్సార్ అన్నాడు. బ్రతికినంతకాలం జనహృదయాల్లో నిలిచిన వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఈరాష్ట్రనికి వారు చేసిన అభివృద్ధి, వారి జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ప్రసాద్ వెంకట్రావు ,రమేష్, సునీత, సునీత, రుక్మిణి, స్వప్న ,నారాయణరెడ్డి, విజయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

---

# కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**తెలంగాణవీణ/కమాన్ పూర్:** జననేత జనం మెచ్చిన నేత జనం కోసమే వచ్చిన నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శత్రువు సైతం చేతులెత్తి మొక్కాలనిపించే మొక్కవోని విజయ సంకల్పం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిది సంక్షేమం అభివృద్ధి జోడెద్దులు లాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలందించిన కాంగ్రెస్ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కమాన్ పూర్ మండల అధ్యక్షుడు వైనాల రాజు.ఉమ్మడి రాష్ట్రంలో గొప్ప పరిపాలన అందించిన మహానుభావుడు ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి చక్కటి పరిపాలనందించి ప్రజల మనిషిగా ఎదిగిన మహా మేధావి అపర భగీరథుడు మన రాజశేఖర్ రెడ్డి . ఆయనను ఈరోజు గొప్పగా స్మరించుకున్న రోజు.కమాన్ పూర్ మండల



కేంద్రంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు మాజీ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు కోలేటి మారుతి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మల్యాల రామచంద్రన్ గౌడ్ మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భద్రపు శంకర్ చిగురు మొండయ్య ప్రధాన కార్యదర్శి పుట్నాల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్క రవి గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్కుటి అంజి గడ్డం శ్రీనివాస్ పిడుగు శంకర్ జిల్లా కిసాన్ కార్యదర్శి జంగిల్ కొమురయ్య మరియు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు మండల కమిటీ మెంబర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

---

# మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**తెలంగాణవీణ/మంథని:** సోమవారం రోజున దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంథని లోని క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెంద్రూ రమ సురేష్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి 2004లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం చేసి ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారిది అని ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చిన ఘనత, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం ఫీజ్ రియంబర్స్మెంట్ ద్వారా ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేయడం జరిగిందని 108 ద్వారా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయాన్ని అందించడం




జరిగిందని జల యజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులను శంకుస్థాపన చేయడం జరిగిందని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి అనగారిన వర్గాలకు ఎంతో మేలు చేయడం జరిగిందని తెలిపారు. ఆ మహనీయుడి ఆశయ సాధనలో శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో మంథని ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ మస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న,జిల్లా కార్యదర్శి ఉదరి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, కౌన్సిలర్లు నక్క శంకర్,పాపారావు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆర్ల నారాయణ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గొల్లపెల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎరుకల సురేష్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ నాయకులు తోకల మల్లేష్,జనగామ సడవాలి, మంథని శ్రీనివాస్,పొరండ్ల రంజిత్ కుమార్,రాం రాజశేఖర్, బూడిద రమేష్,నాగుల రాజయ్య,ఆకుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

---

# ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుతో ఎంతోమంది ప్రాణాలు కాపాడొచ్చు : మంత్రి కోమటిరెడ్డి




**తెలంగాణవీణ/నల్లగొండ,జులై 08:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద ఏడీపీ సంస్థ ద్వారా సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్‌కుశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణా పాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడీపీ సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హాస్పిటక్‌కు పంపించేందుకు ముందుగా ట్రామా కేర్ సెంటర్‌లో చికిత్స అందించేలా ఎకరం స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల ఏడీపీ సంస్థను అభినందించారు. దీనిని త్వరితగతిన పూర్తి చేసి సెప్టెంబర్ 7న ట్రామా కేర్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఏడీపీ సంస్థను కోరారు. ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.





# యంగ్ ఇండియాతో చేరిన ఆ ముగ్గురు.. తలనొప్పిగా తుది జట్టు కూర్పు



జింబాబ్వే పర్యటనలో బోణీ కొట్టిన భారత్ మూడో టీ ట్వంటీకి రెడీ అవుతోంది. తొలి మ్యాచ్ లో ఓడినప్పటికీ తర్వాత రెండో టీ ట్వంటీలో గెలిచి సిరీస్ సమం చేసింది.అభిషేక్ శర్మ మెరుపు సెంచరీతో పాటు రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్ కీలక ఇన్నింగ్స్ లతో భారీ విజయాన్నే అందుకుంది. ఇదే జోరు కొనసాగిస్తూ సిరీస్ లో ఆధిక్యం పెంచుకోవడంపై ఫోకస్ పెట్టింది. అయితే భారత తుది జట్టు ఎంపిక ఇప్పుడు సవాల్ గా మారింది. ఎందుకంటే వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ లో ఉన్న సంజూ శాంసన్, శివమ్ దూబే, యశస్వి జైశ్వాల్ జట్టుతో పాటు చేరారు. తుపాను కారణంగా విండీస్ నుంచి వీరి రాక ఆలస్యమవడంతో ఈ ముగ్గురూ తొలి రెండు మ్యాచ్ లకు అందుబాటులో లేరు. ఇప్పుడు వీరి ఎంట్రీతో తుది జట్టులో ఎవరిని తప్పిస్తారనేది ఆసక్తికరంగా మారింది.ఓపెనర్ల రేసులో అభిషేక్ శర్మ, జైశ్వాల్ నిలిచారు. తొలి మ్యాచ్ లో డకౌటైనప్పటికీ తర్వాత రెండో టీ ట్వంటీ ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీతో అదరగొట్టాడు. దీంతో జట్టుతో పాటు చేరిన జైశ్వాల్ ను బెంచ్ కే పరిమితం చేస్తారా అనేది చూడాలి. అలాగే వికెట్ కీపర్ రేసులో జురెల్, జితేశ్ శర్మలకు తోడు సంజూ శాంసన్ కూడా పోటీపడుతున్నాడు. అనుభవం పరంగా సంజూకే అవకాశమిస్తారని సమాచారం. దీంతో జురెల్ బెంచ్ కే పరిమితం కాక తప్పదు. ఇక ఫినిషర్ రోల్ కోసం రింకూ సింగ్, శివమ్ దూబే రేసులో ఉండగా ఇద్దరిలో ఎవరికి చోటు దక్కుతుందో చూడాలి. రింకూ సింగ్ రెండో మ్యాచ్ లో ఆకట్టుకున్నాడు. ఒకవేళ రింకూసింగ్ ను కొనసాగిస్తేసాయిసుదర్శన్ ను తప్పించి దూబేను ఆడించొచ్చు. అయినప్పటకీ ఫినిషర్ రోల్ అవకాశాన్ని ఎవరు సద్వినియోగం చేసుకుంటారో చూడాలి. ఎందుకంటే వరల్డ్ కప్ లో శివమ్ దూబే అంచనాలను అందుకోలేకపోయాడు. అదే సమయంలో రింకూ సింగ్ కు అసలు తుది జట్టులో చోటే దక్కలేదు. అందుకే ఎవరికి అవకాశం వచ్చినా చెలరేగేందుకు ఎదురుచూస్తున్నారు.ఈ మార్పులు మినహా మిగతా కాంబినేషన్లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్మన్ గిల్, అభిషేక్ శర్మలు బరిలోకి దిగనున్నారు. ఫినిషర్గా రింకూ బౌలింగ్ లో స్పిన్ ఆల్‌రౌండర్గా వాషింగ్టన్ సుందర్, స్పెషలిస్ట్ స్పిన్నర్ గా రవి బిష్ణోయ్ కొనసాగనున్నాడు. అటు పేస్ విభాగంలో ఆవేశ్ ఖాన్, ముఖేష్ కుమార్‌లకు చోటు ఖాయం. మొత్తం మీద తుది జట్టు ఎంపిక కెప్టెన్ గిల్, కోచ్ లక్ష్మణ్ లకు ఛాలెంజ్ గా మారిందని చెప్పొచ్చు.

# జెస్విన్, అంకితకు ఒలింపిక్ బెర్త్‌లు

### - తాజా ర్యాంకింగ్స్‌తో పారిస్‌కు..

### 26నుంచి పారిస్ ఒలింపిక్స్



**న్యూఢిల్లీ:** ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగంలో భారత్‌కు మరో రెండు ఒలింపిక్స్ బెర్త్‌లు దక్కాయి. జెస్విన్ ఆలిడ్రిన్(లాంగ్‌జంప్), అంకిత దయాని(5వేల మీ. పరుగు) విభాగాల్లో భారత్‌కు ఈ బెర్త్‌లు దక్కాయి. ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య ప్రకటించిన లాంగ్‌జంప్ తాజా ర్యాంకింగ్స్‌లో జెస్విన్ ఆల్‌డ్రియన్ 31వ ర్యాంక్‌లో నిలిచాడు. దీంతో టాప్-32 ర్యాంకర్లకు నేరుగా ఒలింపిక్స్ బెర్త్ దక్కనుండగా.. ఆ కోటాలో జెస్విన్‌కు చోటు దక్కింది. ఈ విభాగం నుంచి ఇప్పటికే మురళీ శ్రీశంకరన్ ఒలింపిక్స్‌కు ఇంతకుముందే బెర్త్ దక్కించుకున్నాడు. ఇక మహిళల 5వేల మీ. పరుగులో అంకిత 42వ స్థానంలో నిలిచింది. ఒలింపిక్స్ కటాఫ్ ర్యాంక్ చిరిది అదే.

### టిటి జట్టుకు మనిక, శరత్ సారథ్యం

ఫ్రాన్స్ వేదికగా ఈనెలాఖరులో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో భారత టిటి బృందానికి మనిక బత్రా, శరత్ కమల్ సారథ్యం వహించనున్నారు. ఒక్కో టీం విభాగంలో ఎనిమిదిమంది ప్లేయర్స్ ఉండగా.. యూత్ గేమ్స్‌లో రాణించిన టిటి ప్లేయర్‌తో భారత్ పతకంపై ఆశలతో పారిస్‌కు బయల్దేరి వెళ్లింది. పురుషుల, మహిళల బృందాలకు వీరు ఒలింపిక్స్‌కు భారత మహిళల, పురుషుల టీం జట్లు అర్హత సాధించాయి. వ్యక్తిగత విభాగాల్లోనూ మనిక, శరత్ ఒలింపిక్ బెర్త్ సాధించారు. పురుషుల జట్టులో ఆచంట కామల్‌కు ఇదే తొలి ఒలింపిక్స్. ఈ విభాగంలో ఒలింపిక్స్‌లో భారత్ ఒక్క పతకం దక్కలేదు.

### అవినాశ్ శేబల్ జాతీయ రికార్డు బ్రేక్

3వేల మీ. స్టీపుల్ ఛేస్‌లో అవినాశ్ శేబల్ జాతీయ రికార్డును బ్రద్దలు కొట్టాడు. డైమండ్ లీగ్‌లో భాగంగా ఆదివారం జరిగిన పోటీల్లో శేబల్ 8నిమిషాల 9:91సెకన్లలో గమ్యానికి చేరాడు. దీంతో వ్యక్తిగత, జాతీయ రికార్డు టైమింగ్ 8నిమిషాల 11:20 సెకన్లను అధిగమించాడు. ఈ పోటీల్లో శేబల్ స్వర్ణ పతకంతో సత్తా చాటగా.. ఈ క్రమంలో ఇథియోపియాకు చెందిన అబ్రహాం, కెన్యాకు చెందిన అమోస్ సెరెమ్స్ ప్రపంచ రికార్డు టైమింగ్ 8నిమిషాల 02.36కు చాలా దూరంలో నిలిచాడు. ఇక భారత్‌కే చెందిన కిషోర్ జెనా జావెలిన్ త్రో విభాగంలో 78.10మీ. విసిరి 8వ స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో జూలియన్ వెబెర్(జర్మనీ) 85.91మీ అగ్రస్థానంలో నిలువగా.. ఆండెర్సన్ పీటర్(గ్రెనెడా), జాకోబ్ వెడ్లెచ్(చెక్ రిపబ్లిక్) టాప్-3లో నిలిచారు.

### 10,500 అథ్లెట్లతో పారిస్ ఒలింపిక్స్

పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలకోసం సు మారు 10,500మంది అథెట్లు పోటీపడ నున్నారు. అథ్లెట్ల సంఖ్య ఖరారు కానప్పటికీ టోక్యో ఒలింపిక్స్‌లో సుమారు 10,500మంది అథ్లెట్లు ప్రాతినిధ్యం వహించారు. ఈసారి ఆ సంఖ్య కొంత పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొత్తం 32క్రీడాంశాలకుగాను 329 ఈవెంట్‌లు జరగనున్నాయి. 2024 ఒలింపిక్స్‌లో బ్రేక్‌డాన్స్, స్కేట్‌బోర్డింగ్, సర్ఫింగ్‌లకు కొత్తగా చోటు దక్కింది. ప్రతి క్రీడాంశంలోనూ పురుషులు, మహిళలకు సమాన ప్రాతిపదికపై పోటీలు జరగనున్నాయి. స్థానభ్రంశం చెందిన అథ్లెట్లకు తొలిసారి ఐఓసి వేదికతో బరిలో దిగేందుకు అనుమతి లభించింది. 2021 టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ ఒక స్వర్ణ, రెండు రజత, 4కాంస్యాలతో తొలిసారి అత్యధిక పతకాలు సాధించింది. ఆ ఒలింపిక్స్‌లో భారత్ 48వ స్థానంలో నిలిచింది. గత ఒలింపిక్స్‌లో ఐఓసి అథ్లెట్లకు 1080(340స్వర్ణ, 338రజత, 402కాంస్యాలు) పతకాలు అందజేసింది.

# చెఫ్ డి మిషన్‌గా గగన్ నారంగ్.. సిందూకు పతాకధారిగా గౌరవం



పారిస్ ఒలింపిక్స్‌కు ముందు భారత ఒలింపిక్ సంఘం (ఐఓసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న విశ్వ క్రీడలు పారిస్ ఒలింపిక్స్-2024 ఆరంభ వేడుకల్లో భారత చెఫ్ డి మిషన్ (అంతర్జాతీయ క్రీడా కార్యక్రమంలో జాతీయ జట్టుకు ప్రాధాన్యత వహించే వ్యక్తి)గా ప్రముఖ షూటర్ గగన్ నారంగ్‌ను ఐఓసీ ఎంపిక చేసింది.వెటరన్ బాక్సర్ మెరీకోమ్ వ్యక్తిగత కారణాలతో చెఫ్ ద మిషన్ పదవికి రాజీనామా చేసింది. దాంతో ఆమె స్థానంలో నారంగ్ భారత బృందాన్ని నడిపిస్తాడని ఐఓసీ వెల్లడించింది. ప్రారంభోత్సవ వేడుకలో ప్రముఖ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ శరత్ కమల్‌తో కలిసి పీవీ సింధు భారత పతకధారిగా ఉంటుందని భారత ఒలింపిక్ సంఘం వెల్లడించింది. దాంతో భారత మహిళా అథ్లెట్ల పరేడ్ సమయంలో తెలుగు తేజం పీవీ సింధు పతకధారిగా వ్యవహరించనుంది.

# ఐసిసి ఛైర్మన్ రేసులో జే షా



**ముంబయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ఛైర్మన్ రేసులో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) సెక్రటరీ జే షా ఉన్నారు. ప్రస్తుత ఛైర్మన్‌గా గ్రెగ్ బార్క్‌లే నాలుగు సంవత్సరాల పదవీకాలం ఈ ఏడాది నవంబర్‌తో ముగియనుంది.అతడు మరో టర్మ్ ఛైర్మన్‌గా కొనసాగడానికి అర్హత ఉంది. కానీ, జే షా పోటీ చేస్తే ఎన్నిక తప్పదు. జే షా మద్దతుతోనే బార్క్‌లే తొలిసారి ఐసిసి ఛైర్మన్ ఎన్నికయ్యారు. ఈ దఫా జే షా రేసులో నిలిస్తే బార్క్‌లే ఎన్నికల బరిలో నిలవడం అసాధ్యం.దీంతో జే షా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకవేళ జై షా ఈ పదవిని చేపడితే అత్యంత పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. ఐసిసి వార్షిక సమావేశం జులై 19-22 మధ్య కొలంబోలో జరగనుంది. ఈ వార్షిక సదస్సులో ఛైర్మన్ ఎన్నికకు సంబంధించిన టైమ్‌లైన్‌ను అధికారికంగా రూపొందించనున్నారు.

# అతను టీమిండియాకు దక్కిన అదృష్టం: సునీల్ గవాస్కర్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతను కెప్టెన్‌గా ఉండటం టీమిండియా అదృష్టమని కొనియాడాడు.కపిల్ దేవ్, మహేంద్ర సింగ్ ధోనీలా రోహిత్ శర్మ కూడా ప్రజల కెప్టెన్ అని అభిప్రాయపడ్డాడు. టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియాను విజేతగా నిలబెట్టిన రోహిత్ శర్మను గవాస్కర్ అభినందించాడు.టీ20 ప్రపంచకప్ 2024 విజయం నేపథ్యంలో ఓ పత్రికకు రాసిన తన కాలమ్‌లో రోహిత్ శర్మను ఆకాశానికెత్తాడు. '2007లో టీమిండియా ప్రపంచకప్ , 2013 ఛాంపియన్స్ ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో రోహిత్ శర్మ సభ్యుడిగా ఉన్నాడు. 2023 వన్డే ప్రపంచకప్, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రోహిత్ సారథిగా వ్యవహరించాడు. ఇటీవల రోహిత్ సేన టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించాడు.టీమిండియా విజేతగా నిలవడంలో రోహిత్ శర్మ కీలక పాత్ర పోషించాడు. ఇది అతని కెరీర్‌లోనే గొప్ప విజయం. ఈ క్రమంలో భారత జట్టుకు ప్రపంచకప్ అందించిన కపిల్ దేవ్, ధోనీ సరసన రోహిత్ చేరాడు. వీరిద్దరిలాగే రోహిత్ సైతం ప్రజలు మెచ్చే కెప్టెనే. క్రికెట్ అభిమానులంతా రోహిత్ సారథ్య పటిమను గుర్తించారు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు రోహిత్ చాలా తెలివిగా వ్యవహరిస్తాడు.మెగా టోర్నీలో రోహిత్ 156.70 స్ట్రైక్‌రేట్‌తో 257 రన్స్ చేశాడు. తన వ్యక్తిగత మైలురాళ్ల కోసం కాకుండా జట్టు విజయం కోసం ఆడుతాడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో జరిగిన కీలక మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమవుతోంది.దూకుడైన బ్యాటింగ్‌తో అదిరిపోయే శుభారంభాలు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. టీ20 ప్రపంచకప్ విజయంతో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తన కష్టానికి తగ్గ ప్రతిఫలాన్ని అందుకున్నాడు.'అని గవాస్కర్ తన కాలమ్‌లో రాసుకొచ్చాడు.

# ఇదేం వివక్ష.. క్రికెటర్లకు క్యాష్ రివార్డ్ ఇవ్వడంపై బ్యాడ్మింటన్ స్టార్ ఫైర్!



టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన టీమిండియాకు క్యాష్ రివార్డ్ ప్రకటించిన మహారాష్ట్ర ప్రభుత్వంపై భారత బ్యాడ్మింటన్ స్టార్ చిరాగ్ శెట్టి ఆగ్రహం వ్యక్తం చేశాడు.క్రికెటర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వం.. తనలాంటి క్రీడాకారులను మాత్రం ఎందుకు విస్మరిస్తోందని ప్రశ్నించాడు.క్రీడాకారుల పట్ల ఇలాంటి వివక్ష తగదని, అందరినీ సమానంగా చూడాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను కోరాడు. వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో సౌతాఫ్రికాను మట్టికరిపించిన టీమిండియా.. 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టైటిల్ అందుకుంది.దాంతో బీసీసీఐ ముంబైలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే మైదానంలో ప్రపంచకప్ సంబరాలు నిర్వహించిన బీసీసీఐ.. రూ. 125 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను అందజేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం టీమిండియాకు రూ. 11 కోట్ల క్యాష్ రివార్డ్ ప్రకటించింది. టీమిండియాలో భాగమైన మహారాష్ట్ర ఆటగాళ్లను ఘనంగా సన్మానించింది.కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, యశస్వి జైస్వాల్, శివమ్ దూబేలను మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే తన నివాసంలో సన్మానించారు. అదే రాష్ట్రానికి చెందిన చిరాగ్ శెట్టి.. తాను సాధించిన విజయాలను గుర్తించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశాడు.'బ్యాడ్మింటన్‌లో కీలక థామస్ కప్ గెలిచిన భారత జట్టులో నేను సభ్యుడిని. ఇది టీ20 ప్రపంచకప్ కంటే తక్కువేం కాదు. మహారాష్ట్ర నుంచి ఈ ఘనతను అందుకున్న ఏకైక ఆటగాడిని నేనే. ప్రపంచకప్ గెలిచిన క్రికెటర్లను సన్మానించడం సంతోషించదగిన విషయమే. కానీ నాలాంటి ఆటగాళ్ల శ్రమను కూడా గుర్తిస్తే బాగుంటుంది. క్రీడలన్నింటినీ ప్రభుత్వం ఒకేలా చూడాలి.క్రికెటర్లను సత్కరించడం పట్ల నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బ్యాడ్మింటన్ ప్లేయర్లు కూడా టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదించారు. అయితే మా విజయాలను కూడా ప్రభుత్వం గుర్తించాలనేదే మా ఆవేదన. గత రెండేళ్లలో నేను కూడా ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందుకున్నాను. కానీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం నన్ను అభినందించలేదు. ఎలాంటి క్యాష్ రివార్డ్ ప్రకటించలేదు. 2022 కంటే ముందు భారత బ్యాడ్మింటన్ టీమ్ థామస్ కప్‌లో కనీసం సెమీఫైనల్ చేరిన ధాఖలాలు లేవు. కానీ మేం టైటిల్ గెలిచాం.'అని చిరాగ్ శెట్టి ఆవేదన వ్యక్తం చేశాడు.




# మట్కా కోసం రిస్కీ ఫైట్స్



వరుణ్ తేజ్ నటిస్తున్న పాన్-ఇండియా మూవీ 'మట్కా'. ఈ చిత్రంతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైర ఎంటర్టైన్మెంట్స్ డా.విజయేందర్ రెడ్డి తీగల, ఎస్ఆర్టీ ఎంటర్టైన్మెంట్స్ రజనీ తాళ్లూరితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గ్రాండ్ స్కేల్లో రూపొందు తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. సినిమా కోసం నిర్మించిన మ్యాసీవ్ సెట్లో ఓ భారీ ఫైట్ సీక్వెన్స్ని షూట్ చేస్తున్నారు.సినిమాలో చాలా కీలకంగా ఉండే ఈ ఫైట్ సీక్వెన్స్ విజరు మాస్టర్ సూపర్ విజన్లో చిత్రీకరిస్తున్నారు. ఈ ఫైట్ సీక్వెన్స్ కోసం వరుణ్ తేజ్ చాలా రిస్కీ స్టంట్స్ పెర్ఫార్మ్ చేస్తున్నారు. ఈ హైవోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్ సినిమాలో ఒక మేజర్ ఎట్రాక్షన్గా ఉండబోతోంది. దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణ కుమార్ ఈ స్క్రిప్టును రూపొందించారు.మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరా ఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది. వరుణ్ తేజ్ కెరీర్లో 'మట్కా' ఒక మైల్ స్టోన్ మూవీ కాబోతోంది. విభిన్నమైన చిత్రాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న డైరెక్టర్ కరుణ కుమార్ ఈ సినిమాని చాలా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ అందిస్తూ ఇండియన్ సినిమా ఇండిస్ట్రీలో 'మట్కా' ఓ మెమరబుల్ మూవీగా నిలువనుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# నేను ఎక్కువగా చూసే సినిమా ఇదే.. ఆసక్తికర విషయం చెప్పిన మృణాల్



సీతారామం తో ఒక్కసారిగా టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ సొంతం చేసుకుంది అందాల భామ మృణాల్ ఠాకూర్. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సూపర్ హిట్ గా నిలిచింది.ఈ లో సీతామహాలక్ష్మీగా ఆకట్టుకుంది మృణాల్.సీతారామం తో ఒక్కసారిగా టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ సొంతం చేసుకుంది అందాల భామ మృణాల్ ఠాకూర్. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సూపర్ హిట్ గా నిలిచింది. ఈ లో సీతామహాలక్ష్మీగా ఆకట్టుకుంది మృణాల్.ఆతర్వాత ఈ అమ్మడికి క్రేజ్ పెరిగిపోయింది. సీతారామంలాంటి క్లాసిక్ తర్వాత హాయ్ నాన్న అనే ఎమోషనల్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్. నాని హీరోగా నటించిన ఈ కూడా సూపర్ హిట్ అయ్యింది. ఈ లో మృణాల్ తన నటనతో మరోసారి ఆకట్టుకుంది.ఆతర్వాత ఫ్యామిలి స్టార్ అనే చేసింది. కానీ ఈ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కానీ మృణాల్ నటనకు మంచి మార్కులు అయితే పడ్డాయి. రీసెంట్ గా కల్కి లో చిన్న పాత్రలో కనిపించి మెప్పించింది మృణాల్.ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన వ్యక్తిగత విషయాలతో పాటు అప్డేట్స్ కూడా ఇస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ.. అభిమానులను ఫిదా చేస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా మృణాల్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేసింది.తాను ఎక్కువగా చూసే ఇదే అంటూ హాయ్ నాన్న చూస్తున్న ఫోటోను షేర్ చేసింది. ఈ ఫొటోకు నేను ఎక్కువగా చూసే ఇదే.. నా ఫేవరట్ మూవీ అంటూ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతుంది.

# త్రిష వెబ్‌సిరీస్ 'బృందా' రిలీజ్ డేట్ ఫిక్స్.. ఆసక్తిగా టీజర్



**ఇంటర్నెట్ డెస్క్:** ఇప్పటికే పలువురు హీరో-హీరోయిన్లు వెబ్‌సిరీస్‌ల్లో నటించి, ప్రేక్షకులను అలరించారు. త్వరలోనే త్రిష ఆ జాబితాలో చేరనున్నారు.ఆమె నటించిన తొలి వెబ్‌సిరీస్ 'బృందా'. సూర్య వంగల దర్శకత్వం వహించిన ఈ సిరీస్ విడుదల తేదీ సోమవారం ఖరారైంది. ఓటీటీ 'సోనీలివ్'లో ఆగస్టు 2 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ, బెంగాలీలో విడుదలవుతుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్.. టీజర్‌ని సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేసింది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో సాగే కథతో రూపొందిన ఈ సిరీస్‌లో ఇంద్రజిత్ సుకుమారన్, ఆమని, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.హీరోయిన్‌గా అవకాశాలు అందుకోవడంలో త్రిష ఇప్పటికీ ముందు వరుసలోనే ఉన్నారు. చిరంజీవి 'విశ్వంభర', కమల్ హాసన్ 'థగ్ లైఫ్', అజిత్ 'విదా ముయార్చి', మోహన్‌లాల్ 'రామ్' తదితర చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నారు.

# అందాల మత్తు జల్లుతున్న చిట్టి.. అమ్మడి సోయగానికి ఫిదా అవ్వాల్సిందే..



నవీన్ పోలిశెట్టి హీరోగా నటించిన జాతిరత్నాలు తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. తొలి తోనే అందం, అభినయంతో ఫుల్ మార్కులు కొట్టేసింది.ఈ అమ్మడి క్యూట్ నెస్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు.నవీన్ పోలిశెట్టి హీరోగా నటించిన జాతిరత్నాలు తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. తొలి తోనే అందం, అభినయంతో ఫుల్ మార్కులు కొట్టేసింది. ఈ అమ్మడి క్యూట్ నెస్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు.జాతిరత్నాలు లో అమాయకంగా కనిపించిన ఈ వయ్యారి. ఆ తర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన రావణాసుర లో స్పెషల్ రోల్ లో సందడి చేసింది. అలాగే కింగ్ నాగార్జున, నాగ చైతన్య కలిసి నటించిన బంగర్రాజు లో స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేసింది.ఫరియా అబ్దుల్లా రీసెంట్ గా అల్లరి నరేష్ తో చేసింది. ఈ జంటగా నటించిన ఆ ఒక్కటి అడక్కు ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అలాగే కల్కి లో ఇలా వచ్చి అలా మాయమైంది.ఇటీవలే ఈ అమ్మడు పెళ్లి గురించి క్రేజీ కామెంట్స్ చేసి సోషల్ మీడియాలో నిలిచింది. 30 ఏళ్లు దాటాకే పెళ్లి గురించి ఆలోచిస్తానని ఖరాఖండిగా చెప్పేసింది. ఇక సోషల్ మీడియాలో ఈమధ్య చాలా యాక్టివ్ గా ఉంటుంది ఫరియా అబ్దుల్లారెగ్యులర్ గా క్రేజీ ఫోటోలు షేర్ చేస్తుంది. అందాలు ఆరబోస్తూ.. కుర్రాళ్లను కవ్విస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది ఫరియా. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# తప్పుగా అర్థం చేసుకుంటున్నారు.. వీడియో రిలీజ్ చేసిన హీరో సిద్ధార్థ్

కమల్ హాసన్ హీరోగా సిద్ధార్థ, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్జె సూర్య, సముద్రఖని, బ్రహ్మానందం వంటి వాళ్ళు ఇతర కీలక పాత్రలలో నటించిన తాజా చిత్రం భారతీయుడు 2.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో సినిమా టీం ఈ ఉదయం మీడియాతో ముచ్చటించింది.ఈ సందర్భంగా ఒక మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రతి నటుడు, నటి సామాజిక బాధ్యతతోనే ఉంటారు. మాకు ఉన్న సామాజిక స్పృహ నేపథ్యంలో మేం చేయగలిగింది మేం చేస్తాం .ముఖ్యమంత్రి మమ్మల్ని ఏమైనా కావాలని కోరితే మేము చేస్తాం. ఏ సీఎం కూడా మీరు ఇది చేస్తేనే మీకు అది చేస్తామని చెప్పలేదు అంటూ సిద్దార్థ్ కామెంట్ చేశారు. అయితే సిద్ధార్థ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కౌంటర్ ఇచ్చారు అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సిద్ధార్థ విడుదల చేసిన ఒక వీడియోని బండ్ల గణేష్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. భారతీయుడు సినిమాలో మేము జీరో టోలరెన్స్ గురించి మాట్లాడుతున్నాము అవినీతి గురించి జీరో టోలరెన్స్ డ్రగ్స్ కి వ్యతిరేకంగా జీరో టోలరెన్స్ అలాంటి భారతీయుడు 2 సినిమా ప్రెస్ మీట్ లో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పినప్పుడు మా మాటల్ని కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు.



# నా క్లోజ్ ఫ్రెండే నా లవర్ ని లేపుకుపోయింది. నివేద పేతురాజ్ ప్రేమకథ తెలిస్తే కన్నీళ్లు ఆగవు!



నివేద పేతురాజ్ కి కాలం కలిసి రాలేదు. లేదంటే ఆమె స్టార్ కావాల్సింది. అందం, అభినయం ఉండి కూడా ఆమె కెరీర్ లో ఎదగలేదు. నివేద పేతురాజ్ మెంటల్ మదిలో చిత్రంతో తెలుగులో అడుగుపెట్టింది.మెంటల్ మదిలో ఫీల్ గుడ్ మూవీగా పేరు తెచ్చుకుంది. సాయి ధరమ్ తేజ్ కి జంటగా నటించిన చిత్రలహరి ఓ మోస్తరు విజయం అందుకుంది. బ్రోచేవారెవరురా సూపర్ హిట్. దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కించిన అల వైకుంఠపురంలో ఇండస్ట్రీ హిట్. అయితే నివేద పేతురాజ్ ప్రాధాన్యత లేని సెకండ్ హీరోయిన్ రోల్ చేసింది.దాంతో అల వైకుంఠపురంలో ఆమె కెరీర్ కి ఏ విధంగానూ ఫేవర్ చేయలేదు. చెప్పాలంటే నివేద కెరీర్ ఏమంత ఆశాజనకంగా లేదు. దాంతో డిజిటల్ సిరీస్లు కూడా చేస్తుంది. ఇటీవల ఆమె నటించిన పరువు వెబ్ సిరీస్ జీ 5లో స్ట్రీమ్ అవుతుంది. ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్ కోసం నివేద పేతురాజ్ చేసిన ఫ్రాంక్ వీడియో వైరల్ అయ్యింది. తన కారును పోలీసులు చెక్ చేయాలని అడ్డగించగా.. నివేద పేతురాజ్ వారితో దురుసుగా ప్రవర్తించింది. నిజమే అన్నట్లు ఈ ఫ్రాంక్ వీడియో ఉంది. నివేద పేతురాజ్ కి బంధువులు, సన్నిహితుల దగ్గర నుండి ఫోన్స్ కూడా వచ్చాయట.దాంతో కనీసం టైటిల్ రిలీజ్ చేయమని యూనిట్ సభ్యులను వేడుకుందట. ఇదిలా ఉంటే నివేద పేతురాజ్ కి ఓ ట్రాజిక్ లవ్ స్టోరీ ఉందట. తన బెస్ట్ ఫ్రెండే ఆమె లవర్ ని లేపుకుపోయిందట. తాజా ఇంటర్వ్యూలో ఈ మేరకు ఆమెకు షాకింగ్ కామెంట్స్ చేశారు. నివేదా పేతురాజ్ మాట్లాడుతూ నేను ప్రేమలో మోసపోయాను. అందుకే ఎవరూ ప్రేమలో పడకండి. ఒకవేళ పడినా జాగ్రత్తగా ఉండండి. అనుభవంతో చెబుతున్నాను. నా క్లోజ్ ఫ్రెండే నా లవర్ ని తీసుకుని వెళ్ళిపోయింది.లవ్ ఫెయిల్యూర్ కారణంగా చాలా డిస్టర్బ్ అయ్యాను. మానసిక వేదన అనుభవించాను. ఇలా జరుగుతుందని నాకు ముందే కల వచ్చింది. తర్వాత చాలా కలలు వచ్చాయి. వచ్చినవన్నీ నిజమయ్యాయి.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written